
కృష్ణకాలనీ : ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బానోత్ రజితాజుమ్మూలాల్


మేడారంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


గణపురం : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


26వ వార్డులో ప్రచారం చేస్తున్న అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్

# ప్రచార హోరు.. కారుజోరు

- **భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో 30వార్డుల్లో ముమ్మరం ప్రచారం**
- **పాల్గొన్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు**

కృష్ణకాలనీ, అక్టోబర్ 29 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటువేసి భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ప్రస్తుత అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణీసిద్ధూ, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్‌పటేల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుల పర్యవేక్షణలో భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లిలో మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణీసిద్ధూ, 2వ వార్డు ఫక్కీర్ గడ్డలో కౌన్సిలర్ ఆకుదారి మమతారాయమల్లు, 5వ వార్డు యాదవకాలనీ, కృష్ణకాలనీలో వార్డు ఇన్‌చార్జి సింగనవేణి విజేతాచిరంజీవి, 6వ వార్డు కృష్ణకాలనీలో కౌన్సిలర్ ఎడ్ల మౌనికాశ్రీనివాస్, 11వ వార్డు వేశాలపల్లిలో వార్డు కౌన్సిలర్ బానోత్ రజితాజుమ్ములాల్, 12, 13 వార్డులైన కాశీంపల్లిలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 16వ వార్డు రాంనగర్ కాలనీలో లక్ష్మారెడ్డి, 17వ వార్డు సుభాష్‌కాలనీలో వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, 19వ వార్డు ఎల్‌బీ నగర్‌లో వార్డు ఇన్‌చార్జి గుమ్మడి భాగ్యలక్ష్మి, 20వ వార్డు శాంతి నగర్‌లో వార్డు అధ్యక్షుడు రడపాక రమేశ్, 23వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ మేకల రజితామల్లేశ్, 24, 25వ వారులైన కారల్ మార్క్స్ కాలనీలో వార్డు కౌన్సిలర్లు శిరుప అనిల్, సజ్జనపు స్వామి, 26వ వార్డు టీ-2 క్వార్టర్సలలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, వార్డు కౌన్సిలర్ పానుగంటి హారికాశ్రీనివాస్, 29వ వార్డు న్యూ సుభాష్ కాలనీలో వార్డు ఇన్‌చార్జి అల్లూరి కుమార స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ, సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో వలన కలిగే లాభాలను తెలుపుతూ కారు గుర్తుకుఓటేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజ సమ్మయ్య, బుర్ర రాజు, బుర్ర సదానందం, కటుకోజ్వల రాజు, శ్రీకాంత్ పటేల్, కో ఆప్షన్ మెంబర్లు దొంగల ఐలయ్య, కమల, ఇర్ఫాన్, బుర్ర కుమార స్వామి, లక్ష్మి, రమణారెడ్డి, చంద్రమౌళి, స్వప్న, మొగిలయ్య, దుండ్ర కుమార్‌యాదవ్, మోతె రాజు, జాగరి అజయ్‌యాదవ్, పోలవేని ప్రసాద్, కొడారి రాజు, తాత సంపత్, నంగావత్ ప్రకాశ్, మేనం రాజేందర్, గండి శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ పులి వేణుగోపాల్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోకిడి అశోక్, భూపాలపల్లి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణా రవి, మాజీ కౌన్సిలర్ తాటి హైమావతీఅశోక్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలవేణి అశోక్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మామిడి కుమార్‌యాదవ్, పుట్ట రవీందర్, బేతు రమేశ్, మాడ ప్రతాప్‌రెడ్డి, జోరు నరేశ్, దిలీప్, కెక్కర్ల రాజు, యూసుఫ్, రమేశ్ పాల్గొన్నారు.


గణపురం రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### మేడారంలో పూజలు

కృష్ణకాలనీ : రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ ఎస్సీసెల్ అధ్యక్షుడు మోకిడి అశోక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ములుగు జిల్లాలోని మేడారంలో గల సమ్మక్క, సారక్క తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఆదివాసీ తల్లుల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధిక మెజార్టీతో గెలుస్తాడన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి అర్బన్ బీఆర్ఎస్ నాయకులు గోగు మల్లయ్య, దొంగల శంకర్, బొచ్చు రవీందర్, బోయిని మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

### 'గండ్ర' గెలుపు కోరుతూ పూజలు

గణపురం, అక్టోబర్ 29 : రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ ఆదివారం గణపురం మండల కేంద్రంలోని బొడ్రాయి, పోచమ్మ తల్లి ఆలయం, రామాలయంలో గణపురం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణపురంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతిగౌడ్ పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌లో 30 మంది చేరిక

టేకుమట్ల, అక్టోబర్ 29 : రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షే మ పథకాలకు ఆకర్షితులై మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన 30మంది కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మండల నాయకుడు గండ్ర భూపాల్‌రెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములం అవుదామనే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో జీడీ సమ్మయ్య, కలువల ప్రసాద్, బోయిని సతీశ్, జీడీ సదయ్య, కలువల సమ్మయ్య, పాడుగు భద్రయ్య, కట్ల సాంబయ్య, కూతురు సమ్మయ్య, జీడీ విష్ణువర్ధన్, ఆకినపల్లి ఉదయ్‌రామ్, జీడీ రాజయ్య ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్‌గౌడ్, గుమ్మడవెల్లి సర్పంచ్ ఆకినపల్లి సంధ్య, కుమారస్వామి, ఎంపీటీసీ పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, అడగాని రామారావు, ఆది రఘు, ఉమేందర్‌రావు, సారయ్య, నరేశ్, తిరుపతి, లింగారెడ్డి, ఎండీ అఫ్జల్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు నల్ల సునీతారెడ్డి, నల్ల సరోత్తంరెడ్డి, నల్ల వెంకటరమణారెడ్డి, శ్రావన్, కిష్టయ్య పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ

టేకుమట్ల, అక్టోబర్29 : సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన మండలంలోని టేకుమట్ల, వెలిశాల, ద్వారకపేట పోలింగ్ కేంద్రాలను చిట్యాల సీఐ వేణుచందర్, టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని సౌకర్యాలను, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్సై ఇంతియాజ్, కానిస్టేబుల్ మహేందర్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

### వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి


పార్టీలో చేరిన నాయకులతో జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

కృష్ణకాలనీ, అక్టోబర్ 29 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ప్రతి రోజు వందలమంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి తెలిపారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 22వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు అంగోతు తిరుపతి, రాము, రాజునాయక్, వంశీ, అక్షయ్, రాజశేఖర్, వినోద్, సురేశ్, భరత్, నవీన్‌లతోపాటు 50మం ది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గండ్ర జ్యోతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గండ్ర జ్యోతి మాట్లాడుతూ కొందరు కౌన్సిలర్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిధులతో వార్డులను అభివృద్ధి చేసుకుని నేడు పార్టీ మారారని, వారి వల్ల పార్టీకి నష్టమేమీ లేదన్నారు. పార్టీ మారిన వారు పశ్చాత్తాప పడే రోజుల వస్తాయన్నారు. భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధే ఆయనను గెలిపిస్తాయన్నారు. భూపాలపల్లికి రూ.50కోట్ల నిధులతో ఔటర్ రింగ్‌రోడ్డును తీసుకువచ్చి ఘనత ఎమ్మెల్యే గండ్ర వెంకరటరమణారెడ్డికి దక్కుతుందన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ ఫ్లోర లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు కటుకోజ్వల రాజు, బీఆర్ఎస్ నాయకులు బుర్ర సదానందం, పెరుమాండ్ల చంద్రమౌళి, శ్రీకాంత్ పటేల్, కవ్వంపెల్లి శేఖర్, బుర్ర రాజు, బుర్ర కుమారస్వామి, ఓరుంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 2న కాళేశ్వరం ఆలయం హుండీ లెక్కింపు

కాళేశ్వరం, అక్టోబర్ 29 : శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయం హుండీలను నవంబర్ 2న లెక్కించనున్నట్లు ఆలయ ఈవో మహేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో ఉదయం 10గంటలకు నిర్వహించనున్న హుండీ లెక్కింపులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

చిట్యాల, అక్టోబర్ 29 : ఎన్నికల కోడ్ సందర్భంగా చిట్యాల పోలీసులు ఆదివారం వాహన తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రం నుంచి మొగుళ్లపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో ప్రతి వాహనాన్ని ఆపి పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఎన్నికల కోడ్ సడలించే వరకు ఈ వాహనాల తనిఖీలు ఇలానే కొనసాగుతాయని ఎస్సై జంగిలి రమేశ్ తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. వాహనదారులు తమ వెంట రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే తప్పని సరిగా సంబంధిత ధ్రువ పత్రాలను, రశీదులను చూపించాలని, లేదంటే పట్టుబడిన డబ్బులు ఎన్నికల కోడ్ అనంతరం ఇస్తారని తెలిపారు.

## అజ్ఞాత మావోయిస్టు కుటుంబానికి దుస్తులు, నిత్యావసరాల పంపిణీ

మహదేవపూర్,(కాటారం), అక్టోబర్ 29 : కాటారం మండలం దస్తగిరిపల్లిలో నివాసముంటున్న అజ్ఞాత మావోయిస్టు అన్నె సంతోష్ కుటుంబ సభ్యులకు ఆదివారం ఎస్సై మ్యాక అభినవ్ దుస్తులు, నిత్యవసర వస్తువులను అందజేశారు. సంతోష్ ఎక్కడ ఉన్నా తనపై ఆధారపడిన తల్లిదండ్రుల కోసం మావోయిస్టు పార్టీని వీడి లొంగిపోవాలని కోరారు. కాటారం -2 ఎస్సై సురేశ్, శిక్షణ ఎస్సై ప్రసాద్, గ్రామస్తులు ఏ రాజబాపు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ సభకు తరలిన నాయకులు


బీఆర్ఎస్వీ ప్రతినిధుల సభకు తరలిన జిల్లా నాయకులు

కృష్ణకాలనీ, అక్టోబర్ 29 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేశ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్వీ ప్రతినిధుల సమావేశానికి బీఆర్ఎస్వీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి సెగ్గం దినేష్‌నేత నేతృత్వంలో జిల్లా నుంచి 50మంది బీఆర్ఎస్వీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సెగ్గం దినేష్‌నేత మాట్లాడుతూ బీఆర్ఎస్వీ ప్రతినిధుల సభకు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించినట్లు తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరినట్లు దినేశ్‌నేత తెలిపారు. బీఆర్ఎస్వీ ప్రతినిధుల సభకు వెళ్లిన వారిలో జిల్లా బీఆర్ఎస్వీ నాయకులు దుర్గం లింగమూర్తి, కొత్తపల్లి శంకర్, ఎండీ షరీఫ్, జడల రాకేశ్, రాజేశ్‌కుమార్, పక్కిడె నవీన్‌కుమార్, పాతపల్లి గణేశ్, పేరాల రాజేందర్ పాల్గొన్నారు.